
# వినాయకోపాఖ్యానం



లక్ష్మీ భారతీరెడ్డి

**కాలింగ్ బెల్ మోగడంతో తలుపు తీసి చూసింది లావణ్య. ఎదురుగా ఆమె భర్త దయాకర్. అతని చేతుల్లో ఓ చిట్టెలుక, దాని కాలుకి కట్టు ఉండటంతో -**

**"ఆ ఎలుకేమిటండీ దరిద్రంగా?" విసుగ్గా ప్రశ్నించింది.**

**"ముందు నన్ను లోనికి రానీవే చెప్తాను"**

**లోనికొచ్చిన దయాకర్ హాల్లోని సోఫాలో కూర్చుని ఎదురుగా ఉన్న టేబుల్‌పై ఎలుకనుంచాడు.**

"చెప్పండి మీ ఎలుక కథ" తన శ్రీవారి పక్కనే కూర్చుంటూ అడిగిందామె.

"ఏం లేదోయ్, డ్యూటీ అయిపోయాక ఇంటి కొచ్చేందుకు బస్టాపుకొచ్చాను. అక్కడ కనిపించిందీ ఎలుక కాలి గాయంతో నడవలేక పడుకుని. జాలేసి దీన్ని పట్టుకెళ్ళి మూసేసిన హాస్పిటల్‌ను మళ్ళీ తెరచి మందేసి కట్టుకట్టి తీసుకొచ్చాను" ఎలుకను సుతారంగా నిమురుతూ వివరించాడు దయాకర్.

"కట్టు కట్టారు సరే, ఆపై దాన్ని వదిలేయక ఇంటివరకు ఎందుకు తీసుకొచ్చారు అని?"

"పెంచుకుందామని"

"ఏంటీ పెంచుకుందాం అనా?" నోరెళ్ళబెట్టింది లావణ్య.

"అవునే ఏం తప్పా?"

"తప్పా, తప్పన్నారా! ఇదేం ఖర్మండి. ఎవరైనా కుక్కల్ని, పిల్లుల్ని పెంచుకుంటారు. ఎంతోమంది ఎలుకల కోసం మందులు, బోనులు పెట్టి పట్టి చంపేస్తుంటే మీరేంటి విచిత్రంగా ఏకంగా ఎలుకనే పెంచుకుందాం అంటరా చోద్యం కాకపోతే?"

"అవును లావణ్యా! పాపం ఈ బుజ్జిముండని చూస్తే జాలేయటం లేదూ చూడోసారి" అంటూ ప్రేమగా ఎలుక్కి ఓ ముద్దిచ్చాడు దయాకర్.

* * *

దయాకర్ లావణ్యలకు సంవత్సరం క్రితమే పెళ్ళయింది. దయాకర్ వెటర్నిటీ డాక్టర్. మామూలుగా అతని హాస్పిటల్‌కు ఏదైనా జంతువు అది గేదో, ఆవో, ఆంబోతో, కుక్కో పిల్లో ట్రీట్‌మెంట్ కోసం సంబంధిత యజమానులు తీసుకొస్తే శతవిధాలా ప్రయత్నించి ఆ ప్రాణికి వైద్యం చేసి దాని తాలూకు యజమాని ఫోన్ నెంబర్లు తీసుకుని ఆ తర్వాత పనిగట్టుకుని వారికి పదే పదే ఫోన్ చేసి "ఆ దానికి ఇప్పుడెలా ఉందండీ? నీళ్ళల్లో ఆ డ్రాప్స్‌లో వేసి తాగించారా? ఫుడ్‌లో నేనిచ్చిన పౌడర్ వేసి తినిపించారా?" అంటూ కనుక్కుని "అంతా బాగుంది" అని అవతలివైపు నుంచి సమాధానం వస్తేనే కాని నెమ్మదించని మనస్తత్వం అతనిది. దయాకర్ అనే పేరు అతనికి సరైందే.

"లావణ్యా" పిలిచాడు దయాకర్.

"ఆ ఏంటండీ?" వంట గదిలోంచి జవాబిచ్చిందామె.

"మన ఎలుక్కి పేరు కనిపెట్టేశాను. దాని పేరు 'వినాయక్' బాగుందా?"

"ఏడ్చి మొహం కదుక్కున్నట్లుంది. అయినా మగమహారాజులు కదా మీ ఇష్ట ప్రకారమే కానివ్వండి."

ఆ రోజు రిపబ్లిక్ డే. మరుసటి రోజు ఆదివారం కావడంతో రెండు రోజులు శలవు దొరికింది దయాకర్‌కు.

రోజూ ఉదయం టిఫిన్ టైంలో వారి ద్దరే తింటూండేవాళ్ళు. అయితే మధ్యలో మూడో ప్రాణిగా వారి కొడుకో, కూతురో కూర్చోవాల్సింది పోయి ఆ స్థానం వినాయక్‌కి దక్కింది.

"ఏంటండీ తినేటప్పుడు అసహ్యంగా ఈ ఎలుక?" చిరాగ్గా అంది లావణ్య.

"ఎలుకా! తప్పు తప్పు దీనికి నిన్ననే నామకరణం అయిపోయింది. వి. వినాయక్. వి అంటే వీరంగం అదే మా ఇంటిపేరు.

"ఈ ఎలుక్కేంటి మీ ఇంటిపేరు తగిలించడం ఏంటి?"

"ఎలుక, కుక్క, చీమ, దోమ అన్నీ ప్రాణులే" అంటూ వినాయక్‌కు ఇడ్లీ పొడి చేసి ప్లేట్లో పోసి దాని ముందు పెట్టాడు.

ఎప్పుడూ తిని ఎరగలేదు కాబోలు గబగబా ఆరగించేసి ఆనందంగా చిందులేస్తూ కృతజ్ఞతా పూర్వకంగా పళ్ళికిలించిందది.

టిఫినయ్యాక దయాకర్ తయారై "లావణ్యా నేను బయటకు వెళ్తున్నాను" అన్నాడు భార్యతో.

"ఎందుకండీ?"

"అదే మన వినాయక్కు బట్టలు కుట్టించాలి. మార్కెట్ వెళ్ళి దీని శరీరానికి తగ్గట్టు బట్ట కొని టైలర్ వద్ద ఇచ్చొస్తాను.. ఒకే"

ఎలుకకు డ్రస్సులా..

❊ ❊ ❊

దయాకర్ టైలర్ షాపుకెళ్ళేసరికి టైలర్ బిజీగా ఉన్నాడు.

"హలో" అన్నాడు దయాకర్ టైలర్ వైపు చూస్తూ –

"సర్ చెప్పండి" అన్నాడు టైలర్ వినయంగా లేచి నిలబడుతూ.

"మా వాడికి ఓ నాలుగైదు డ్రస్సులు కుట్టాలయ్యా"

"తప్పకుండా. ఇంతకూ మీ పిల్లాడు మీ వెంట లేడు మరి కొలతలూ?"

"సారీనయ్యా" అని కింద బోనులోని వినాయక్‌ని తీసి టైలర్ టేబుల్ మీద పెడ్తూ –

"వీడే మావాడు కొలతలు తీసుకో"

"సర్ ఇది ఎలుక. దీనికి నేను డ్రస్సులు కుట్టాలా?

"నీ పని నువ్వు చేసుకొని కొలతలు తీసుకో. ఎంత కావాలో కుట్టు కూలి తీసుకో" గట్టిగా అన్నాడు దయాకర్.

'కరవదు కదా!"

"నువ్వు దాన్నేమనకుంటే అది నిన్నేమనదు"

❊ ❊ ❊

"సిట్ సిట్" అంటూ ట్రైనింగ్ ప్రారంభించాడు దయాకర్ వినాయక్కు. అది కూర్చోకపోయేసరికి మళ్ళీ సిట్ సిట్ అంటూ తాను నిల్చున్నవాడల్లా కింద కూర్చుని ప్రాక్టికల్స్ ప్రారంభించాడు. నానా అవస్థలూ పడుతున్నాడు.

"ఇదేమిటండీ?" భర్త ప్రవర్తనను చూసి ఆశ్చర్యంగా అడిగింది లావణ్య.

"మన వినాయక్కు ట్రైనింగిస్తున్నానే" అన్నాడు ఆయాసంగానే తన పని తను చేసుకుంటూనే.

"మీ పిచ్చి ముదిరి పాకాన పడ్డట్టుంది. కాకపోతే హవ్వ.. రామరామ.. ఎలుక్కి ట్రైనింగిస్తారా?" కోపంగా అందామె.

ఎలాగైతేనేం కొన్ని నెలలకు వినాయక్కు ట్రైనింగ్ పూర్తి చేశాడు దయాకర్.

ఇప్పుడది గుడ్ మార్నింగ్ అంటే పాపం పలుకలేదు కదా! అందుకే నిటారుగా నిలబడి పళ్ళి కిలిస్తోంది. 'హౌ ఆర్యూ' అంటే బాగున్నానంటూ సంకేతంగా గంతులు వేస్తుంది. 'కం' అంటే వస్తుంది. 'గో' అంటూ పోతుంది. 'గుడ్‌నైట్' అంటే కళ్ళు మూసుకుని జవాబిస్తుంది.

వినాయక్ తినని తిండి లేదు. పిజ్జా, బర్గర్, బ్రెడ్ ఇలా ఒకటేమిటి అన్నీ రుచి చూపించాడు దయాకర్. దానికోసం ఓ లీఫ్ కూడా కొన్నాడు. రోజూ సాయంత్రం తీరికవేళలో ఓ అరగంట రోడ్డు వెంట దానితో షికారు కూడా.

"చుట్టపక్కలవాళ్ళంతా నవ్వుతున్నారు మీ విపరీత ప్రవర్తనకి. ఖర్మ కాకపోతే ఆ ఎలుకను రోజూ షికారుకు తీసుకెళ్ళడం ఏంటి?" వాగ్యుద్ధానికి దిగింది లావణ్య.

"ఫ్రెష్‌నెస్ కోసం లేవే. పాపం దానికి మాత్రం ఎవరున్నారని. రోజంతా నాలుగ్గోడల మధ్య తిరుగుతూ ఏం ఎంజాయ్ చేస్తుందని" అని ఆమె యుద్ధానికి తెర దించేశాడు సింపుల్‌గా దయాకర్.

లావణ్య కింద కూర్చుని కటింగ్ బోర్డుపై కూరగాయలు తరుగుతోంది. నెమ్మదిగా వచ్చి ఆమె ముందు నిలబడ్డ వినాయక్‌ని చిరాగ్గా చూస్తూ –

"నీ ఆటలు మా వారితోనే. నాతో పెట్టుకుంటే నరికేస్తా" అంది.

దానికి అర్థమైందేమో కిమ్మనక అక్కడే పడుకుంది ఆమె వంకే చూస్తూ.

ఎందుకో జాలేసి 'సరేలే నువ్వు నీ అలక సంబడం' అని ఓ రెండు తరిగిన క్యారెట్ ముక్కల్ని దాని ముందు పడేసింది లావణ్య.

చకచకా క్యారెట్ ముక్కల్ని లాగించేసి 'థాంక్స్' అన్నట్లుగా ఎగిరిందది. నవ్వుకుంది లావణ్య.

ఇంతలో దయాకర్ వచ్చాడు.

"లావణ్యా! నేను అర్జంటుగా పెనగలూరి వెటర్నరీ హాస్పిటల్‌కు వెళ్ళాలి. అక్కడ గేదెలు తెలీని జబ్బుతో చనిపోతున్నాయట. నన్ను అక్కడికి వెళ్ళి అక్కడున్న డాక్టరికి సహాయం చేయాల్సిందిగా ఉత్తర్వు. తిరిగొచ్చేందుకు నాలుగైదు రోజులు పట్టవచ్చు. నువ్వు జాగ్రత్త. వినాయక్‌ని బాగా చూసుకో పాపం అసలే లోకం తెలియదు" గబగబా తన బట్టలు సర్దుకుంటూ అన్నాడు.

"లోకం తెలీంది దానికి కాదు, మీకు. దాని అదృష్టం అందలం ఎక్కబట్టే మీ కంట్లో పడింది. మహారాజులా అన్ని సుఖాలు అనుభవిస్తోంది" ఆమె గొంతు కాస్త రుసరుసగానే పలికింది నిజం చెప్పొద్దూ!

"ఏదో లేవే" అని "నాయనా వినాయక్' అంటూ ప్రేమగా పిలిచాడు దయాకర్. ఎక్కడుందో ఏమోగాని దయాకర్ గొంతు వినేసరికి పరుగెత్తుకుని వచ్చి అతని ముందు నిలబడింది.

విషయం చెప్పి 'బాయ్ చిన్నా' అన్నాడతను.

## స్వర్గధామం



భూపాలరాగపు
పాటలోని మాధుర్యంతో
నా హృదయం
మేలుకొంది
నీ వీవనికి అరుదెంచి నా
ఈ రాగం వింటూ ప్రభూ!
నా హృదయపు బంగారు
వాకిలి తెరిచి వుంచాను
వీడని అనుబంధపు
విన్నపాలు
పసిడి తెరలు పైకెత్తి
వింటున్నావా ప్రభూ!
నా హృదయ పీఠం పైకి అరుదెంచు
నీ నాట్య ముద్రలు, లయలు నా
హృదయంలో నడయాడుతున్నాయి
ప్రతి రాగం వసంతరాగమై
సుందర పుష్పంగా విరాజిల్లుతోంది
ఆ నీలి సాగరపు సంగీత మాధురీ
ఝరిలోని
పాటలు నీ అభయ
ముద్రలతో విరాజిల్లుతున్నాయి
సుప్రభాతపు ధృవనక్షత్రం
వెలుగు
కర్పూర నీరాజనాలంది
స్తున్నది
నీ మెత్తని కరస్పర్శతో
నా జీవన నౌక ప్రశాంతంగా
ప్రయాణిస్తున్నది, కాని
నీ చెంత లేని లౌకిక స్పృహ
ఎప్పుడూ వేధిస్తున్నది, నా
ఈ జగన్నాటకానికి తెర దించి
నీ కోసం పరుగెత్తుకు వస్తున్నా
ఓ ప్రభూ! నన్ను కడతేర్చు
నీతో కలసిన క్షణం
నీతో ఐక్యం అయిన క్షణం
ఆ ఒక్కటే నాకు కైవల్యం.

ఆంగ్లమూలం : ఆచార్య సత్యప్రధానంద
తెలుగు సేత : యు.వి. రత్నం

## ఏ.వి.ఎమ్ @ వర్మ రన్నింగ్ కామెంట్రీ.కామ్



లవ్... థ్రిల్... సస్పెన్స్... మిస్టరీ...



సెంటిమెంట్‌లతోబాటు

అద్భుత పరిశోధనతో కూడిన

సంచలనాత్మక పరిశోధక నవల

ప్రముఖ నవలా రచయిత

విశ్వప్రసాద్ అద్భుతసృష్టి

50 సంవత్సరాల క్రితమే.... ఆంధ్ర పాఠకుల

అభినందన మందారాలను అందుకున్న...

అద్భుత కథనంతో సాగే

చిత్ర విచిత్ర సన్నివేశాల సమాహారం

మాయలాడి సీరియల్

త్వరలో ప్రారంభం

మొదటి నుంచి సస్పెన్స్‌తో సాగే నవల

మా ప్రియ పాఠకులకు

ప్రత్యేక కానుకగా ప్రారంభిస్తున్నాము


'బాయ్' అంటూ తన భాషతో తోకా డించిందది.

❄ ❄ ❄

క్యాంప్ పూర్తి చేసుకుని ఇంటికి వచ్చిన దయాకర్ ముందుగా లావణ్యను పలుకరించి కుశల ప్రశ్నలు వేసి ఆపై 'నాయనా వినాయక్' అని పిలిచాడు గట్టిగా ప్రేమగా. పిలిచి నిముషం అయినా అది రాకపోయేసరికి ఇల్లంతా వెతికి వెతికి వేసారి చివరగా –

"లావణ్యా! మన బుజ్జి వినాయక్ కనిపించటం లేదు పక్కింట్లోకి గాని వెళ్ళలేదుగా? ఓసారి చూసి రాకూడదూ?" భార్యతో కంగారుగా అన్నాడు.

"ఎందుకూ? ఇంతవరకు మీకే పిచ్చి అనుకున్నారు. ఇక నుంచి మీ పిచ్చి నాకెక్కిందని అందరూ అనుకోవాలనా?

"అయితే నేను పోలీస్ స్టేషన్‌కెళ్ళి కనబడుట లేదని కంప్లయింట్ ఇచ్చి వస్తాను" అన్నాడు బయల్దేరుతూ.

"మీకు నిజంగానే పిచ్చి పట్టింది. లేకపోతే ఏంటి ఎలుక కనిపించడం లేదని పోలీస్ స్టేషన్‌కి వెళ్ళి మరీ కంప్లయింటిచ్చొస్తారా వెర్రి కాకపోతే?"

"ఏం తప్పా? పెంపుడు కుక్కలు, పిల్లులు కనిపించకపోతే కంప్లయింట్లిస్తున్నారుగా ఇలా నేనిస్తే తప్పా?"

"కాని ఇది ఎలుక. మీరు కంప్లయింట్ ఇస్తే పోలీసులు నవ్వుతారు"

"నవ్వితే వాళ్ళ పళ్ళే బయటపడతాయి" అంటూ బయలుదేరాడు.

❄ ❄ ❄

'నమస్తే సర్' ఎస్.ఐ.తో అన్నాడు దయాకర్.

"నమస్తే ఏం కావాలి?" ఎస్.ఐ. సమాధానం.

మా వాడు కనిపించడం లేదండీ" వినయంగా చెప్పాడు.

"ఎప్పట్నుంచి?"

"కొన్ని గంటల ముందు నుంచి"

"బహుశా ఏ స్నేహితుల వద్దకో వెళ్ళుండ వచ్చు. అడిగి చూడండి"

"లేద్సార్ వాడికి అసలు స్నేహితులే లేరు. వాడికి తల్లి, తండ్రి, స్నేహితుడ్ని అన్నీ నేనే"

"చిత్రంగా ఉందే. స్నేహితులు లేని పిల్లలూ ఉంటారని మొదటిసారిగా వింటున్నాను. సరే ఈ కాగితం మీద మీ వాడి వివరాలు రాసి ఫోటో ఇవ్వండి. అన్ని పోలీస్ స్టేషన్లకూ కబురు పంపుతాం" అంటూ ఓ పేపరు అందించాడు దయాకర్‌కి ఎస్.ఐ.

సరేనంటూ పేపర్ అందుకుని వివరాలు రాయసాగాడు.

పేరు : వి.వినాయక్, ఎత్తు : నాలుగు సెం.మీ. పొడవు : ఆరు సెం.మీ. రంగు: బుడిద రంగు, కళ్ళు: నలుపు, బరువు: రెండొందలా యాభై గ్రాములు దాదాపుగా. తోక: రెండు సెం.మీ. తోకొకటే ఇది గమనించాలి.

వివరాలురాసి ఫోటో అంటించి బాధగా ఎస్.ఐ.కి అందించాడు దయాకర్.

అతనందించిన వివరాలు చదివి, ఫోటో చూసి–

"ఏమిటి తప్పి పోయింది ఎలుకా? దాన్నిమేం వెతకాలా? ఏం పోలీసులంటే పని పాట లేకుండా కూర్చునేవాళ్ళనుకున్నారా?" అంటూ నానా మాటలు అని ఆ పేపర్ని దయాకర్ మొహం మీద విసిరి కొట్టాడు ఎస్.ఐ.

చిర్రెత్తుకొచ్చింది దయాకర్‌కి. ఎస్.ఐ.తో వాదనకు దిగాడు. అంతేకాదు, ఫైనల్‌గా తన రిపోర్టు తీసుకుని వెంటనే వెతకటం ప్రారంభించక పోతే జంతు సంరక్షణ డిపార్టుమెంటు వారికి ఫిర్యాదివ్వడమే కాకుండా మీ ప్రవర్తనపై ఉన్నతాధికారులకు కూడా ఏకరువు పెడ్తానంటూ చెలరేగి పోయాడు.

చివరకు మిగతా పోలీసులు జోక్యం చేసుకోవడంతో అయిష్టంగానే కంప్లయింట్ స్వీకరించాడు ఎస్.ఐ.

❄ ❄ ❄

ఇంటికొచ్చి విసుగ్గా, విసురుగా సోఫాలో కూర్చుని భార్యను కాఫీ తెమ్మని ఆర్డరేసి ఎందుకో కిందకు చూశాడు. వినాయక్ అతని కాళ్ళ దగ్గర నిలబడి ఉంది.

"ఏరా వెధవా ఎక్కడికెళ్ళావు? నీ కోసం పోలీస్ స్టేషన్‌కెళ్ళి తిట్లు తిని ఆఖరికి ఫైటింగ్ సీను వరకు వెళ్ళాను. భడవా, బడుద్ధాయి, యూస్‌లెస్ ఫెలో, తు సుదరేగా నై, నాలాయాక్ బేటా' అంటూ తెలుగు, హిందీ, ఇంగ్లీషు భాషల్లో తిట్టాడు.

అతని అరుపులు అర్థం చేసుకుందేమో. అతను చూస్తుండగానే పరుగున వెళ్ళి సోఫా వెనక దాక్కుని కొన్ని సెకండ్ల తర్వాత అక్కడి నుండి తలుపు దగ్గరకు వెళ్ళి మూలగా దాక్కుని మరికొన్ని సెకండ్ల తర్వాత అక్కడ్నుంచి అతని దగ్గరకు వచ్చి నిలబడి పళ్ళికిలించింది.

అప్పుడర్థమైంది దయాకర్‌కు అది దాగుడు మూతలాటలో భాగంగా తను పిలిచినా రాలేదని తను అనవసరంగా తొందరపడ్డానని. మరో పక్క అది నేర్పించిందీ తనేనని గుర్తొచ్చి గర్వంగా నవ్వాడు.

"మీ ముద్దుల వి.వినాయక్‌గారు ఇంట్లోనే ఉన్నారు తెలుసా?" అంది భర్తకు కాఫీ అందిస్తూ లావణ్య.

"తెలుసు లేవోయ్, ఎంతైనా తెలివిగలది మరి దాగుడుమూతలు ఆట ఆడింది నాతో" అంటూ భార్యతో పోలీస్ స్టేషన్ సీన్లు చెప్తూ ఓ గిన్నెలో కాఫీ పోసి వినాయక్ ముందు పెట్టి అది తాగుతుంటే తృప్తిగా చూస్తూ తనూ తాగసాగాడు దయాకర్.

ఈ తమాషాను చూస్తూ ముక్కున వేలేసుకుంది లావణ్య. ❄